క్లుప్తంగా

రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర


పాదయాత్రలో పాల్గొన్న నాయకులు

కామారెడ్డి టౌన్: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని 15, 16, 17 వార్డులలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను సోమవారం నిర్వహించారు. ఈ మేరకు ఇంటింటా ప్రచారం చేశారు. రాజ్యాంగం పరిక్షించాలని ప్రధాన చౌరస్తాలలో స్థానికులతో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పండ్ల రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనే శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జీ. శ్రీనివాస్, నాయకులు రాము, సుధాకర్, జమీల్, కన్నయ్య, సిరాజుద్దిన్, నిమ్మ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం


ప్రారంభిస్తున్న నాయకులు

బిచ్కుంద(జుక్కల్): మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో సోమవారం సొసైటీ చైర్మన్ బాలాజీ, మార్కెట్ కమిటీ చైర్మన్ కవిత జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందన్నారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ యాదవరావు, కార్యదర్శి శ్రావణ్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

భగవద్గీత, నాట్యశాస్త్రానికి యునెస్కో గుర్తింపుపై హర్షం


చర్చాగోష్టిలో పాల్గొన్న సంస్కార భారతి సభ్యులు

కామారెడ్డి అర్బన్: భగవద్గీత, భరతముని నాట్య శాస్త్రానికి యునెస్కో మెమోరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో నమోదు కావడంపై సంస్కార భారతి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సమ్మిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక శ్రీసరస్వతి విద్యామందిర్ హైస్కూల్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన చర్చాగోష్టి కార్యక్రమంలో సమ్మిరెడ్డితో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి పాతూరి సత్యప్రసాద్‌లు మాట్లాడారు. చర్చాగోష్టిలో సంస్కార భారతి ప్రతినిధులు డాక్టర్ ఎన్.రాజు, మనోహర్, సాయిబాబాగౌడ్, సిద్ధిరాములు, పీఆర్‌కే మారుతి తదితరులు పాల్గొన్నారు.

76వ సారి రక్తదానం చేసిన బాలు



కామారెడ్డి అర్బన్: వైశ్య ఇంటర్నేషనల్ ఫెడరేషన్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, కామారెడ్డి రక్తదాతల సమూహం వ్యవస్థాపకులు బాలు సోమవారం 76వ సారి రక్తదానం చేశారు. సదాశివనగర్ మండలం మల్లుపేట కు చెందిన బాలవ్వ అనే వృద్ధురాలికి ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో బాలు స్థానిక జీజీహెచ్ రక్తనిధి కేంద్రంలో రక్తం ఇచ్చారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం


పనులు ప్రారంభిస్తున్న నాయకులు

తాడ్వాయి : మండలంలోని బ్రహ్మాజివాడి గ్రామంలో సోమవారం సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోడ్డుపనులకు రూ. 5లక్షలు మంజూరయ్యాయన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు షౌకత్‌అలీ, రాజీవ్‌కుమార్, అఖిల్‌రావు, రాజు, రాజేందర్‌రావు, బల్వంత్‌రావు, రమేష్‌రావు, రవీందర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

రైతు మహోత్సవానికి తరలిన రైతులు

సదాశివనగర్(ఎల్లారెడ్డి): నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించే రైతు మహోత్సవ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ తరపున సోమవారం మండలంలోని వివిధ గ్రామాల నుంచి రైతులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ప్రజాపతి, ఏఈవో శ్రీనివాస్ నాయక్, విస్తీర్ణాధికారులు గాయత్రి, శ్రీలక్ష్మి, ప్రణీత, కవిత, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

మూలమలుపులు.. మృత్యుపిలుపులు

- కామారెడ్డి–ఎల్లారెడ్డి ప్రధాన రోడ్డులో తరచుగా ప్రమాదాలు
- సూచిక బోర్డులూ కరువు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు


బ్రాహ్మణపల్లి శివారులో ఉన్న మూలమలుపు


తాడ్వాయిలో కామారెడ్డి -ఎల్లారెడ్డి రహదారిలో ఉన్న మూలమలుపు, (ఇన్‌సెట్లో) బోల్తా పడిన డీసీఎం

తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండలంలోని కామారెడ్డి–ఎల్లారెడ్డి ప్రధాన రహదారిలోని మూల మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. మూలమలుపు పరిసర ప్రాంతంలో సూచిక బోర్డులు కానరావడం లేదు. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకొని మూల మలుపుల వద్ద రోడ్లను నేరుగా చేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు. అలాగే ప్రమాద సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

మూలమలుపులు ఉన్న చోట్లు..

మండలంలోని శబరిమాత ఆశ్రమం వద్ద, మండలంలోని కృష్ణాజివాడీ శివారులో ప్రధాన రహదారిలో, ఎర్రాపహాడ్, కరడ్‌పల్లి, బ్రాహ్మణపల్లి శివారు, చిట్యాల, సంతాయిపేట్ శివారులోగల రోడ్లలో మూల మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. అలాగే సూచిక బోర్డులు లేవు.

గతంలో జరిగిన ఘటనలు..

- కృష్ణాజివాడీ శివారులో ప్రధాన రహదారిలోని మూల మలుపు వద్ద గత రెండేళ్ల క్రితం పెళ్లికి వెళ్తున్న ట్రాక్టర్‌ను లారీ ఢీకొంది. అందులో ప్రయాణిస్తున్న 15మందికి తీవ్రగాయాలయ్యాయి. ఇటీవల కామారెడ్డి నుంచి ఎల్లారెడ్డికి వెళ్తున్న లారీ ఓవర్ స్పీడ్‌తో వచ్చి కృష్ణాజివాడీలో రోడ్డు పక్కన ఇంట్లోకి దూసుకెళ్లింది. దీంతో ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది.
- బ్రహ్మాజివాడీ శివారులోని సామిల్ వద్ద గత రెండేళ్ల క్రితం కామారెడ్డి -ఎల్లారెడ్డిలోని ప్రధాన రహదారిలోని మూల మలుపు వద్ద ఓ ప్రయివేటు స్కూల్ బస్సు అదుపు తప్పి రోడ్డు కిందికి దూసుకెళ్లింది. ఈప్రమాదంలో పలువురు విద్యార్థులు తీవ్రగాయాల పాలయ్యారు. అదే స్థలంలో ఎన్నో సార్లు కార్లు, బైక్‌లు అదుపుతప్పి బోల్తాపడ్డాయి. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓహెడ్ కానిస్టేబుల్ మృతిచెందాడు. గత నాలుగు రోజుల క్రితం తాడ్వాయి శివారులో పోచమ్మ ఆలయం సమీపంలో టిప్పర్ బోల్తా పడి డైవర్‌కు తీవ్రగాయాలు అయ్యాయి. ఇదే చోట జరిగినా రోడ్డు ప్రమాదంలో రాజు అనే వ్యక్తి మృతి చెందాడు.
- కొన్ని నెలల క్రితం మండలంలోని ఎండ్రియాల్ శివారులోని మూలమలుపు వద్ద ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరిగాయి.

అధికారులు పట్టించుకోవాలి



కామారెడ్డి -ఎల్లారెడ్డి ప్రధాన రహదారిలో మూలమలుపులు అధికంగా ఉన్నాయి. దీంతో తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు పట్టించుకోని తగిన చర్యలు తీసుకోవాలి.

– భాస్కర్‌రావు, తాడ్వాయి

మూలమలుపులను సరిచేయాలి



మూలమలుపులు ఉన్న రోడ్లను సరిచేయాలి. అధికారులు సర్వేచేసి ఎక్కడయితే మూలమలు పులు ఉన్నాయోవాటిని గుర్తించి వాహనాలు ఈరోడ్లపై నేరుగా పోయేలా చేయాలి. ప్రాణా లు పోతున్నా పట్టించుకోవడంలేదు. వర్షా కా లంలో మూలమలుపుల వద్ద వాహనాలుస్లిప్‌పై అవుతున్నాయి.

– బత్తులస్వామి, బ్రాహ్మణపల్లి

పిచ్చి మొక్కలను తొలగించాలి



మూల మలుపు వద్ద రోడ్డుకిరు వైపుల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలి. ఈ చెట్లు ఉండడంతో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించడం లేదు. దీంతో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు ఒకదానికొకటి ఢీకొని రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. తాడ్వాయి,కృష్ణాజివాడీ, బ్రాహ్మణపల్లి శివార్లలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలి.

– లక్ష్మణ్‌రావు, తాడ్వాయి

అంబేడ్కర్ విగ్రహానికి వినతి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కామారెడ్డి టౌన్: కామారెడ్డి మెడికల్ కళాశాలలో ఔట్ సోర్సింగ్ నియామకాల అక్రమాలపై జిల్లా అధికారులు స్పందించకుండా కాలయాపన చేయస్తున్నారని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు అంబేడ్కర్ విగ్రహానికి వినతిప్రతం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అక్రమాలు జరిగాయని ఆధారాలతో విన్నవించిన జిల్లా కలెక్టర్ ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. మ్యాన్ పవర్ ఏజెన్సీ నియామకాలను రద్దు చేసి అర్హులైన నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ, గిరిజన విద్యార్థి సంఘాల అధ్యక్షులు నీల నాగరాజు, వినోద్‌కుమార్, నాయకులు రవి, అరవింద్, సురేష్, సంజయ్, గణేష్, పీర్యా, మహేష్ తదితరులున్నారు.

అమ్మవారి కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే


కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేవీఆర్

బీబీపేట: మండల కేంద్రంలోని యాదవ గొల్ల సంఘం ఆధ్వర్యంలో గత వారం రోజులుగా జరుగుతున్న చౌడాలమ్మ ఉత్సవాలకు సోమవారం ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చౌడాలమ్మ అమ్మవారి కల్యాణంలో అమ్మవారికి వస్త్రాలు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఉద్యానక్షేత్రంలో మామిడికాత వేలం



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): మండలంలోని మాల్తుమ్మెద ఉద్యానక్షేత్రంలో గల మామిడితోట కాతకు సోమవారం హార్టికల్చర్ అధికారి కమలాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. వేలంపాటలో ఆరుగురు వ్యాపారులు పాల్గొనగా, మండలంలోని గోలిలింగాల గ్రామానికి చెందిన నానిగారి గంగారాం అనే వ్యక్తి రూ.35వేలకు మామిడితోటను దక్కించుకున్నారు. ఈకార్యక్రమంలో ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ అనిల్‌రెడ్డి, విత్తనక్షేత్ర ఏఈవో శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

లోవోల్టేజీ సమస్యను పరిష్కరించాలి

ఎల్లారెడ్డిరూరల్: విద్యుత్ శాఖ డీఈ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఒక ఫిర్యాదు వచ్చినట్లు డీఈ విజయసారథి తెలిపారు. ఎల్లారెడ్డి పట్టణంలోని న్యూ ఆబాదీ కాలనీలో లో వోల్టేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతూ కాలనీవాసులు ఫిర్యాదు చేసినట్లు డీఈ తెలిపారు.


డీఈకి ఫిర్యాదు చేస్తున్న కాలనీవాసులు

మైనారిటీ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించండి


అడ్మిషన్ తీసుకుంటున్న ఉపాధ్యాయులు

బాన్సువాడ రూరల్: తెలంగాణ మైనారిటీ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని కోరుతూ సోమవారం మండలంలోని తాడ్కోల్ , బుడిమి తదితర గ్రామాల్లో ఉపాధ్యాయులు ప్రచారం చేశారు. ఎల్లారెడ్డి మైనారిటీ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుల బృందం గ్రామాల్లోని ముస్లింల ఇళ్లకు వెళ్లి 5వ తరగతిలో విద్యార్థులను చేర్పించాలని కోరారు. ఇంగ్లీష్ మీడియంలో బోధన, ఉచిత రాత, నోట్‌పుస్తకాలు, నాణ్యమైన భోజనం, వసతి సౌకర్యం ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు శ్రీదేవి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాలలో పశువులకు టీకాలు

ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి మండలంలోని పలు గ్రామాలలో పశువుల వైద్యులు సోమవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. మండలంలోని వెల్లుట్ల, బ్రాహ్మణపల్లి, జంగమాయిపల్లి గ్రామాలలోని ఆవులు, గేదెలకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేసినట్లు వైద్య సిబ్బంది తెలిపారు.

సమాచారం..

నేడు భూభారతిపై భిక్కనూరులో సదస్సు

భిక్కనూరు: మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం భూభారతిపై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శివప్రసాద్ సోమవారం తెలిపారు. ఈసదస్సుకు మండలంలోని రైతులందరూ హాజరుకావాలని ఆయన కోరారు.

26నుంచి ఆర్యవీర్ దళ్ యువనిర్మాణ శిబిరం

కామారెడ్డి అర్బన్: పట్టణ పరిధిలోని పాతరాజంపేట శివారులోని ఆర్షగురుకులంలో ఈనెల 26 నుంచి మే నెల 4 వరకు నిర్వహించే ఆర్యవీర్ దళ్ యువ నిర్మాణ శిబిరం విజయవంతం చేయాలని గురుకులం అధిపతి బ్రహ్మానంద సరస్వతి కోరారు. 12 నుంచి 25 ఏళ్ల వయస్సు గల అబ్బాయిలకే అవకాశం ఉంటుందన్నారు. యోగా, ధ్యానం, వేదాలు, కర్రసాము, కత్తిసాము, దేశభక్తి అంశాలపై శిక్షణ ఉంటుందన్నారు. వివరాలకు 93985 26811, 98488 53383 నంబర్లను సంప్రదించాలన్నారు.

27న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షను ఈ నెల 27న నిర్వహించనున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజిరెడ్డి తెలిపారు. హాల్ టికెట్లను 22 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఒక గంట ముందు విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

అబద్ధాలు చెప్పి రేవంత్ అధికారంలోకి వచ్చారు

- వందశాతం రుణమాఫీ చేసినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా
- మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

దోమకొండ: వందశాతం రూ. 2లక్షల రుణమాఫీ చేసినట్లు నిరూపిస్తే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. సోమవారం దోమకొండలోని పైడిమర్రి ఫంక్షన్‌హాల్‌లో ఉమ్మడి మండల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. పంట పెట్టుబడికి సాయం అందడంలేదని, వర్షాలు లేక పంటలు ఎండి రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. బీఆర్ఎస్ నుంచి వెళ్లిపోయిన వారిని తిరిగి పార్టీలోకి తీసుకోబోమని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈనెల 27న జరిగే చలో వరంగల్ సభకు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చే యాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రేంకుమార్, మాజీ ఎంపీపీలు శారద, బాలమణి, పార్టీ మండల అధ్యక్షుడు గంధ్ర మదుసూధన్‌రావు, మాజీ అధ్యక్షుడు కుంచాల శేఖర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

సదాశివనగర్(ఎల్లారెడ్డి): వరంగల్‌లో ఈ నెల 27న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పద్మాజివాడి చౌరస్తాలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. నాయకులు మాజీ సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, తీగల నాగాగౌడ్, మర్కంటి బుచ్చన్న, రమేశ్, నర్సింలు, రాజు, ఉమర్, శ్రీనివాస్ రెడ్డి, దత్తు, నర్సారెడ్డి, రంజాన్ పాల్గొన్నారు.

నస్రుల్లాబాద్(బాన్సువాడ): చలో వరంగల్ బహిరంగ సభకు జన సమీకరణ భారీగా చేయాలని మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బాన్సువాడ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్, నాయకులు నర్సింలు గౌడ్, టేకుర్ల సాయిలు,శంకర్,రవి తదితరులు పాల్గొన్నారు.


దోమకొండలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

ఒక రోజు ధర్నా కోసం అనుమతివ్వండి


మద్నూర్‌లో వినతిపత్రం అందిస్తున్న కార్యకర్తలు

మద్నూర్(జుక్కల్): ఈ నెల 24న కలెక్టరేట్‌లో నిర్వహించే ఒక రోజు ధర్నాకు వెళ్లడానికి అనుమతి ఇవ్వాలని సోమవారం మండలంలోని అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్లు మండల కేంద్రంలోని ఐసీడీఎస్ సీడీపీవో కార్యలయంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మద్నూర్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు కలిసి రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్‌లో డిమాండ్ల పరిష్కారం కోసం ధర్నా చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సుజాత, అనుసూయ, రేణుక, శోభరాణీ, రుక్మిణీ, శకుంతల తదితరులున్నారు.

ధాన్యం బస్తాల గోల్‌మాల్‌పై విచారణ

- సంతోషం వ్యక్తం చేసిన రైతు


విచారణ చేస్తున్న అధికారులు

నస్రుల్లాబాద్(బాన్సువాడ): కొనుగోలు కేంద్రంలో ధాన్యం బస్తాల గోల్ మాల్ అనే శీర్షికన సోమవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. అంకోల్ గ్రామానికి చెందిన సంతోష్ రెడ్డి అనే రైతు 281 సంచులు తూకం చేయగా 240 మాత్రమే చేశా రంటూ అధికారులు అంటున్నా రని రైతు వాపోయారు. సోమ వారం ఐకేపీ ఏపీఎం గంగాధర్ విచారణ చేయగా సదరు రైతువి 281 ఉన్నట్లు తెలపడంతో తనకు న్యాయం జరిగిందని రైతు సంతోషం వ్యక్తం చేశాడు. అదే రోజు ఇతర రైతుల వివరాలు తప్పుగా నమోదు చేసుకున్నారని విచారణలో తెలిసిందని ఏపీఎం తెలిపారు. అదే లోడ్‌లో ఉన్న ప్రతి రైతు బస్తాలు వివరాలను తిరిగి నమోదు చేసుకున్నామని ఆయన పేర్కొన్నారు.

సాక్షి ఎఫెక్ట్..

విద్యుత్ స్తంభాన్ని సరిచేసిన ట్రాన్స్‌కో సిబ్బంది


మొగాలో సరిచేసిన విద్యుత్ స్తంభం

మద్నూర్(జుక్కల్): డోంగ్లీ మండలంలోని మొగా గ్రామ శివారులో పూర్తిగా వంగిపోయిన విద్యుత్ స్తంభాన్ని సోమవారం ట్రాన్స్‌కో సిబ్బంది సరిచేశారు. సోమవారం 'ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి ట్రాన్స్‌కో అధికారులు స్పందించారు. జూనియర్ లైన్‌మెన్ నవీన్ ప్రమాదకరంగా ఉన్న స్తంభాన్ని గుర్తించి సిబ్బంది సహాయంతో సరిచేశారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

అంగన్‌వాడీ కేంద్రం వద్ద మురుగు నీరు తొలగింపు



భిక్కనూరు: మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామ నాలుగోవార్డులో అంగన్‌వాడీ కేంద్రం వద్ద ఉన్న మురుగు నీటిని సోమవారం జీపీ సిబ్బంది తొలగించారు. ఈనెల 19న 'అంగన్‌వాడీ కేంద్రం వద్ద మురుగు' శీర్షికన ప్రచురితమైన కథనానికి ఎంపీడీవో రాజ్‌కిరణ్‌రెడ్డి స్పందించారు. ఎంపీడీవో రాజ్ కిరణ్ ఆదేశాలతో గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మి వెంటనే మురుగును తొలగింపజేశారు. ఆ ప్రాంతంలో మొరం పోయించారు.

ప్రమాదకర గుంత మూసివేత


గుంతను మూసి వేస్తున్న సిబ్బంది

నస్రుల్లాబాద్(బాన్సువాడ): మండలంలోని అంకోల్ గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న గుంతను జీపీ అధికారులు సోమవారం మూసివేయించారు. ఈనెల 16న ప్రమాదకరంగా గుంత అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి ఎంపీడీవో సూర్యకాంత్ స్పందించారు. ఎంపీడీవో ఆదేశాలతో జీపీ కార్యదర్శి సాయిలు గుంతను మూసివేయించారు. ఇనుప చువ్వలు లేచి ఉన్న గుంతతో నిత్యం ప్రమాదాలు జరిగేవని, గుంతను పూడ్చడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

సంక్షిప్తం

రెండురోజులపాటు 'మిషన్ భగీరథ' నీటిసరఫరా నిలిపివేత

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): మండలంలోని 19గ్రామాలకు మంగళ, బుధవారాలు రెండురోజులపాటు మిషన్ భగీరథ నీటిసరఫరా నిలిచిపోనుంది. మండలంలోని ధర్మారెడ్డి, గోపాల్‌పేట గ్రామాల్లో నేషనల్ హైవే పనులు జరుగనున్న నేపథ్యంలో మండలంలోని 19గ్రామాలకు మిషన్ భగీరథ నీటి సరఫరాను నిలిపి వేయనున్నారు.ఈ క్రమంలో ఆయా గ్రామాల్లో తాగునీటి సరఫరా కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని గ్రామపంచాయతీ సిబ్బందికి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు సూచించారు.

మే నుంచి సంస్కృతి వేసవి శిబిరం

కామారెడ్డి అర్బన్: స్థానిక శ్రీసరస్వతి విద్యామందిర్ హైస్కూల్‌లో మే 1 నుంచి 16వరకు ఉదయం 9గంటల నుంచి 11 గంటల వరకు సంస్కృతి వేసవి శిబిరం నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ నాగభూషణం తెలిపారు. శిబిరంలో లలిత సంగీతం, శాస్త్రీయ నృత్యం, నీతి కథలు, యోగా, యుద్ధ విద్య, చిత్రలేఖనం, భారతీయ ఆటలు, కళలు, చేతి పనులుంటాయని పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థులు వివరాలకు 80991 06669, 94905 67960 నంబర్లకు సంప్రదించాలన్నారు.

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ

రాజంపేట: మండలంలోని గ్రామాలలో ఇందిరమ్మ కమిటీల సహకారంతో ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతున్నట్లు ఎంపీడీవో రఘురాం తెలిపారు.సోమవారం జాబితాను గ్రామాల వారీగా సేకరించినట్లు, మంగళవారం నుంచి ఈ నెల 30 వరకు అధికారుల వెరిఫికేషన్ కొనసాగనుందని తెలిపారు.

అభివృద్ధిపై దుష్ప్రచారం మానుకోవాలి

రాజంపేట: కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిపై బీఆర్ఎస్ నాయకులు దుష్ప్రచారం మానుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి అన్నారు. ఈసందర్భంగా బస్వన్నపల్లిలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు, మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ బస్వన్నపల్లి పర్యటనలో భాగంగా సోమారం బస్వన్నపల్లి రోడ్డును తానే వేయించానని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సహకారంతో మండలంలోనే అత్యధికంగా బస్వన్నపల్లిలో రూ. 50 లక్షల సీసీ రోడ్డు పనులు చేపట్టామన్నారు. మండల సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పేట్ల పంపిణీ

తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండలంలోని కన్‌కల్ గ్రామం ప్రాథమికపాఠశాలలో సోమవారం రెడ్‌క్రాస్ సొసైటీ మండల అధ్యక్షుడు గద్దం కిష్టారెడ్డి తన తండ్రి చిన్నరాంరెడ్డి జ్ఞాపకార్థం విద్యార్థులకు పేట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు, ఆశాజ్యోతి, భానుప్రకాష్, ఉపాధ్యాయులు రామ్మోహన్, ఆశిరెడ్డి, గ్రామపెద్దలు తదతరులున్నారు.

సేవాలాల్ మందిరం వద్ద బోరు ఏర్పాటు

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ గ్రామంలో ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు నిధులు కేటాయించడంతో బోరు మోటారు ఏర్పాటు చేసినట్లు తండా వాసులు తెలిపారు. ఈసందర్భంగా తండావాసులు మాట్లాడుతూ గ్రామంలోని సేవాలాల్ మందిరం వద్ద బోరు బావిని ఏర్పాటు చేయాలని కోరడంతో ఎమ్మెల్యే ప్రత్యేక నిధులతో బోరుబావిని ఏర్పాటు చేయించారన్నారు. నూతనంగా మోటారును బిగింపజేశామన్నారు.